ఈ-పేపర్ తెలుగు డైలీ 8PM

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

బుధవారం, జూన్ 17, 2026

# హైమద్‌నగర్ గల్లీల్లో విజయ్ కుమార్ గౌడ్ పర్యటన..

### ముురికినీళ్ల లొల్లిపై ఆఫీసర్లకు క్లాస్!



**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 17:** అంబర్‌పేట్ డివిజన్ హైమద్ నగర్ బస్తీల్ల తాజా మాజీ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ ఇయ్యాల జనాలతో కలిసి రౌండ్ కొట్టిండ్రు. గల్లీల పొంటి తిరుగుతున్నప్పుడు బస్తీ జనాలు డ్రైనేజీ సమస్యల గురించి ఆయనకు మొరపెట్టుకున్నారు.

మ్యాన్ హోల్స్ పొంగిపోయి, మురికినీళ్లు రోడ్ల మీదికి వస్తుండడంతో నడువలేకపోతున్నామని జెప్పిన్రు. బస్తీ జనాల కష్టాలను సూసిన విజయ్ కుమార్ గౌడ్.. వెంటనే వాటర్ వర్క్స్ ఏఈ ప్రదీప్ కుమార్‌ను స్పాట్‌కు పిలిపించిండ్రు.

పొంగిపోయిన మ్యాన్ హోల్స్‌ను, డ్రైనేజీ పంచాయితీని ఆఫీసర్‌కు దగ్గరుండి చూపెట్టిండ్రు. "బస్తీ జనాలకు ఎట్లాంటి ఇబ్బంది రాకుండా.. వెంటనే ఈ మురికి వ్యర్థాలను క్లీన్ చేయించి, సమస్యను జల్దీ తీర్చాలి" అని ఆఫీసర్‌కు జెప్పిండ్రు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ ఏఈ ప్రదీప్ కుమార్ తో పాటు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ లీడర్లు రంగు సతీష్ గౌడ్, మోసిన్, సల్మాన్, వరుణ్ మరియు బస్తీ మహిళలు, స్థానికులు మస్తు మంది ఉన్నారు.



భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉంది.. విద్యతోనే సమాజ మార్పు సాధ్యం.: సీఎం రేవంత్ రెడ్డి 2



వైరల్ అవుతున్న మెలోని కామెంట్స్- ప్రధాని మోదీతో "మనమే మోస్ట్ ఫేమస్ కపుల్" అంటూ జోక్! 2




'ఒప్పందం నచ్చకపోతే మళ్లీ బాంబులేస్తాం'.. ఇరాన్‌కు ట్రంప్ వార్నింగ్ 2



ఐడియా అదిరిందిరా బుడ్డోడా... కుక్కల బండిపై వరద నీటిని దాటేసిండు..! 3

# గ్రేటర్ గడ్డపై ఎన్నికల జాతర..

- ముచ్చటగా మూడు కార్పొరేషన్లకు ఒకేసారా?
- మొదట జీహెచ్ఎంసీకేనా..
- లేక మూడింటికి కలిపేనా?
- రేపటి ఈ క్యాబినెట్ భేటీ పైనే అందరి నజర్!
- రిజర్వేషన్ల లెక్కలపై ఆశావాహుల గుండెల్లో రైళ్లు!..




**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 17:** గ్రేటర్ సిటీలో పొలిటికల్ హీట్ అప్పుడే మొదలైంది. మూడు కార్పొరేషన్ల ఎన్నికలు ఎప్పుడు వస్తాయా అని లీడర్లంతా టెన్షన్‌తో ఉన్నారు. జీహెచ్ఎంసీ పాత పాలకమండలి గడువు పోయిన ఫిబ్రవరి 10తోనే ఖతమైంది. అప్పటి నుంచే స్పెషలాఫీసర్ పాలన నడుస్తోంది. అయితే, జీహెచ్ఎంసీ ఇప్పుడు రూపాంతరం చెంది మూడు కార్పొరేషన్లయింది. దీనితో ఎలక్షన్లు ఎట్లా జరగబోతున్నాయనే దానిపై అటు పబ్లిక్‌లో, ఇటు పొలిటికల్ సర్కిళ్లలో గట్టి ముచ్చట నడుస్తోంది.

### ఆగస్టు ముచ్చట కాస్తా.. డిసెంబర్‌కు షిఫ్ట్?

రూల్స్ ప్రకారం అయితే పాలకమండలి గడువు ముగిసిన ఆరు నెలల్లోపు, అంటే ఆగస్టు రెండో వారానికల్లా ఎలక్షన్లు కావాలి. కానీ, సీన్ చూస్తే అట్లనిపిస్తలేదు. ఓటర్ల లిస్టుల సవరణ పని పోయిన సోమవారం నుంచే మొదలైంది. అక్టోబర్ 1న తుది జాబితా బయటకు రానుంది .ఆ తర్వాత రిజర్వేషన్ల లెక్కలు తేలాలి. ఇవన్నీ చూస్తుంటే ముచ్చటగా డిసెంబర్ వరకు టైం పట్టేటట్టే.

### ఒకేసారి పెడతారా.. విడతల వారీగానా?

జీహెచ్‌హెచ్ పరిధి మారిపోయింది. కొత్తగా ఏర్పాటైన మిగిలిన రెండు కార్పొరేషన్లలోనూ పాత జీహెచ్ఎంసీ ఏరియాలే ఉన్నాయి. అందుకే, సర్కారు ఒకటే కార్పొరేషన్‌కు పోతాదా.. లేక మూడింటికి ఏకకాలంలోనే ఎలక్షన్ల నగరా మోగిస్తదా? అనే సస్పెన్స్ నడుస్తోంది. ఏకకాలంలోనే పెట్టేందుకే ఎక్కువ ఛాన్సులు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

### రేపటి 'ఈ-క్యాబినెట్' భేటీతో తేలనున్న లెక్క!

రేపు 18న గురువారం జరగబోయే క్యాబినెట్ సమావేశంలోనే అసలు ముచ్చట నడవనుంది. హడావిడి లేకుండా, సైలెంటుగా ఎన్నికల నగారా మోగించేందుకు ప్రభుత్వం లోపల గట్టిగానే కసరత్తు చేస్తోందని భోగట్టా. రేపాటి భేటీతో పూర్తి క్లారిటీ రానుంది.

### రేవంత్ మార్క్ 'డెవలప్‌మెంట్'.. ఎన్నికల ప్రచారానికి అస్త్రాలు!

కొత్త నగరాలతో పాటు సొంత బిల్డింగులతో వందల కోట్ల పనులకు సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే శంకుస్థాపన చేశారు. జీహెచ్‌సి పరిధిలో నల్గొండ ఫ్లైఓవర్‌ను ఓపెన్ చేయడంతోపాటు, మూసారాం బాగ్ ఫ్లైఓవర్ పనులను కూడా స్పీడ్‌గా కంప్లీట్ చేయాలని చూస్తున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేలోపే గ్రేటర్ వ్యాప్తంగా డెవలప్‌మెంట్ పనులను పరుగులు పెట్టించి, దాన్నే ప్రచార అస్త్రంగా వాడుకోవాలని హస్తం పార్టీ ప్లాన్ చేస్తోంది.

### రిజర్వేషన్ల లొల్లి.. ఆశావాహుల్లో ఉత్కంఠ!

వార్డుల రిజర్వేషన్లు ఎట్లా మారుతాయో.. మేయర్ సీటు ఎవరికి దక్కుతుందోనని కార్పొరేటర్ సీటు ఆశిస్తున్న లీడర్లకు అస్సలు నిద్రపట్టడం లేదు. రేపటి క్యాబినెట్ మీటింగ్‌లో ఏమైనా హింట్ దొరుకుతుందేమోనని ఆశగా ఉన్నారు. మొత్తానికి గ్రేటర్ ఎన్నికల ముచ్చట ఇప్పుడు సిటీలో హాట్ టాపిక్‌గా మారింది..!



## జీహెచ్ఎంసీలో పార్టీల మీటింగ్..

### ఓట్ల గల్లంతుపై బీజేపీ ఆందోళన!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 17:** జీహెచ్ఎంసీ కమిషనర్ ఆధ్వర్యంలో బుధవారం వివిధ రాజకీయ పార్టీల లీడర్లతో కీలక సమావేశం జరిగింది. ఎస్ఐఆర్ ప్రోగ్రాంలో భాగంగా జూన్ 25 నుంచి జూలై 24 వరకు బీఎల్ఓలు ఇంటింటికీ తిరిగి ఇచ్చే ఎన్యూమరేషన్ ఫారాలు 'ఇంగ్లీషు'లోనే ఉండాలని బీజేపీ ప్రపోజ్ చేయగా, మిగిలిన పార్టీలు కూడా ఓకే అన్నయి. అయితే, నగరంలో ఉంటున్న రాష్ట్రాలు (మహారాష్ట్ర, గుజరాత్, కర్ణాటక, యూపీ వంటివి) జనాల ఓట్ల వెరిఫికేషన్ లొల్లిపై బీజేపీ లీడర్లు అధికారులను గట్టిగనే నిలదీశారు. ఆయా రాష్ట్రాల ఓటర్ లిస్టులు హిందీ, కన్నడ లాంటి స్థానిక భాషల్లో ఉంటారని.. మన బీఎల్ఓలకు ఆ భాషలు రానప్పుడు వివరాలు ఎట్లా సేకరిస్తారని ప్రశ్నించారు. దీనికి ఆఫీసర్ల నుంచి స్పష్టమైన జవాబు రాలేదు. ఈ సారి గ్రేటర్ పరిధిలో పెద్ద సంఖ్యలో ఓట్లు తొలగించబడే ఛాన్స్ ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. జనాలు నష్టపోవద్దంటే వెంటనే రేడియో, టీవీల్లో పెద్ద ఎత్తున ప్రచారం చేయాలన్నారు.ఈ మీటింగ్‌కు బీజేపీ తరపున లీడర్లు ఏడెల్లి అజయ్ కుమార్, పొన్న వెంకటరమణ, పవన్ హాజరయ్యారు.



## బాగ్ అంబర్‌పేట్‌ల కొత్త సీవరేజ్ పైప్‌లైన్

### - ఎమ్మెల్యే కాలేరు చేతుల మీదుగా పనులు ప్రారంభం..!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 17:** బాగ్ అంబర్‌పేట మల్లికార్జున్ నగర్‌లోని రోజ్ బడ్స్ స్కూల్ ఏరియాలో రూ.3 లక్షల రూపాయల ఖర్చుతోటి కొత్తగ వేస్తోన్న సీవరేజ్ పైప్‌లైన్ పనులను ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, మాజీ కార్పొరేటర్ బి.పద్మావెంకట్ రెడ్డితోటి కలిసి ప్రారంభించిండు .ఈ కొత్త పైప్‌లైన్ రాకతోటి గల్లీల ఉన్న పారిశుద్ధ్య సమస్యలన్నీ తీరిపోయి, ఇక్కడి జనాలకు మంచి సౌలత్ దొరుకుతుందని . ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నడు. గల్లీల ఇన్నాళ్లకెల్లి ఉన్న మురికినీళ్ల పంచాయితీ తీరిపోతుండడంతో స్థానిక ప్రజలంతా ఫుల్ ఖుషీ అవుతున్నారు.

# తామే 'టాస్క్ ఫోర్స్' పోలీసులమంటూ బిల్డప్..

### వ్యాపారిని బెదిరించి దండుకున్న ఐదుగురు దొంగలు అరెస్ట్!




**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 17:** తాము టాస్క్ ఫోర్స్ పోలీసులమంటూ కలరింగ్ ఇచ్చి.. ఓ రియల్ ఎస్టేట్, బంగారం వ్యాపారిని బెదిరించి పైసలు గుంజుకున్న ఐదుగురు కేటుగాళ్లను అంబర్‌పేట పోలీసులు పట్టుకొని జైల్లో పెట్టారు. ఇయ్యాల పెట్టిన ప్రెస్ మీట్‌లో సికింద్రాబాద్ జోన్ డీసీపీ రక్షిత కృష్ణమూర్తి ఈ దొంగల ముచ్చట అంతా క్లియర్ గా జెప్పిండ్రు. ఈ నెల 11వ తారీఖున అంబర్‌పేట పీఎస్ పరిధిలో ఈ లొల్లి జరిగింది. "మా దగ్గర బంగారం ఉంది.. కొంటావా?" అంటూ ఈ కిలాడీ దొంగలు ఓ బంగారం వ్యాపారికి ఫోన్ చేసి పిలిపించుకున్నారు. తీరా ఆయన వచ్చినాక.. సీన్ రివర్స్ చేసి, తాము టాస్క్ ఫోర్స్ పోలీసులమంటూ గట్టిగనే బెదిరించిండ్రు. భయపడ్డ ఆ వ్యాపారి దగ్గరికెల్లి ఆన్‌లైన్‌ల ఫోన్ పే ద్వారా 21 వేల రూపాయలు ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నారు. అదనంగా ఆయన క్రెడిట్ కార్డు లాక్కొని ఏటీఎంల కెళ్లి రూ. 20,640 డ్రా చేసుకున్నారు. అంతటితో ఆగకుండా.. మందు తాగుడం కోసం అదే క్రెడిట్ కార్డు తోటి వైన్ షాపుల ఇంకో రూ. 3,030 స్వైప్ చేయించి ఖర్చు పెట్టుకున్నారు. బాధితుడు ఫిర్యాదుతోటి రంగంలోకి దిగిన అంబర్‌పేట పోలీసులు.. ఆ ఐదుగురు నకిలీ పోలీసుల ఆట కట్టించి, అరెస్ట్ చేశారు. వాళ్ల దగ్గరికెల్లి రూ. 26,500 నక్దు పైసలు, ఐదు సెల్ ఫోన్లు, ఒక మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నామని, కేసు ఇంకా నడుస్తుందని పోలీసులు జెప్పిండ్రు.

## సీఎం రేవంత్ కేసుల పంచాయితీ..

### విచారణ ముగించి తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు..!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 17:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తనపై ఉన్న పాత కేసులను కొట్టేయాలని వేసిన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు సుదీర్ఘంగా నడిచిన విచారణ ఇయ్యాల్టితో ముగిసింది. ఇరుపక్షాల లాయర్ల లొల్లిని గట్టిగనే విన్న కోర్టు.. ఈ కేసులపై తన తుది తీర్పును రిజర్వ్ చేయడానికి అనౌన్స్ చేసింది.




అది 2019 సంవత్సరం.. అప్పుడు హుజూర్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఉపఎన్నికలు నడుస్తున్నాయి. అప్పట్లో మల్కాజ్‌గిరి ఎంపీగా ఉన్న రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం గల్లీగల్లీ తిరిగి మస్తు ప్రచారం చేశారు. అయితే, ఈ ప్రచారంలో రేవంత్‌రెడ్డి ఎలక్షన్ రూల్స్ బ్రేక్ చేసిండ్రని.. పర్మిషన్లు లేకుండా ర్యాలీలు తీసి, రోడ్‌షోలతోటి ట్రాఫిక్‌ను జామ్ చేసిండ్రంటూ సూర్యాపేట, హుజూర్‌నగర్, కోదాడ పోలీస్ స్టేషన్లలో పోలీసులు మొత్తం 5 క్రిమినల్ కేసులు బుక్ చేశారు. చార్జీట్లు కూడా కోర్టుకు సమర్పించిండ్రు. తమ క్లయింట్‌రెడ్డిపై పెట్టిన ఈ 5 కేసులు పక్కా పొలిటికల్ ప్రెజర్‌తోటి పెట్టినవేనని, ఎలక్షన్ కోడ్ ఉల్లంఘన జరిగిందనడానికి పోలీసుల దగ్గర సరైన సాక్ష్యాలు లేవని, అందుకే ఈ కేసులను కొట్టేయాలని రేవంత్ తరఫు లాయర్లు కోర్టుకు మొరపెట్టుకున్నారు. ఇంకోవైపు.. ఎలక్షన్ కమీషన్ లాయర్లు మాత్రం నిబంధనలు ఉల్లంఘించిన మాట నిజమేనని, కేసులు కొట్టేయొద్దని గట్టిగనే వాదించిండ్రు. రెండు పక్కల ముచ్చట్లు విన్న హైకోర్టు బెంచ్.. తీర్పును రిజర్వ్ చేసి పెట్టింది. ఇప్పుడు కోర్టు ఎలాంటి జడ్జిమెంట్ ఇస్తదోనని అటు కాంగ్రెస్ లీడర్ల, ఇటు ప్రతిపక్షాల గూటిల టెన్షన్ నడుస్తోంది.

## అంబర్‌పేట్ ఎలక్ట్రానిక్ మీడియా కొత్త బాస్‌గా సద్దాం..

### ఓయూ ఏసీపీ స్పెషల్ కంగ్రాట్స్..!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూన్ 17:** అంబర్‌పేట్ నియోజకవర్గం ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన మహమ్మద్ సద్దాం తోటి కొత్త కమిటీ సభ్యులకు ఓయూ పోలీస్ ఆఫీసర్లు గ్రాండ్‌గా కంగ్రాట్స్ జెప్పిండ్రు. ఓయూ ఏసీపీ జగన్, ఇన్‌స్పెక్టర్ టి. కిరణ్ కుమార్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ హఫీస్ తదితరులను కొత్త కమిటీ సభ్యులు



మర్యాదపూర్వకంగా కలిసిండ్రు.. ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చేందుకు, సమాజంలో శాంతిభద్రతలను కాపాడేందుకు జర్నలిస్టులు ఎప్పుడూ ముందుండాలని, కొత్త కమిటీ మంచి పేరు తెచ్చుకోవాలని అధికారులు ఆకాంక్షించారు. తమను గౌరవించి అభినందించినందుకు ఓయూ పోలీస్ సార్లకు మహమ్మద్ సద్దాం, గౌరవ అధ్యక్షులు నరసింహ రాజు, గౌరవ సలహాదారుడు యువ ప్రవీణ్ ముదిరాజ్, జనరల్ సెక్రెటరీ కిరణ్ కుమార్, ఉపాధ్యక్షులు శ్రీను, సునీల్ యాదవ్ , కోశాధికారి హర్ష, సహాయ కోశాధికారి బబ్లు, కార్యవర్గ సభ్యులు అబ్బాస్, రిజ్వాన్ తదితరులు థ్యాంక్స్ జెప్పిండ్రు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు సతీష్ ముదిరాజ్( సత్తికాక), వర్కాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## 7 రోజులకెల్లి చంచల్‌గూడ జైలులోనే బాల్క సుమన్..

### బెయిల్ కోసం హైకోర్టు మెట్లెక్కిన మాజీ ఎమ్మెల్యే!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 17:** రెచ్చగొట్టే ముచ్చట్లు మాట్లాడిండ్రనే కేసుల అరెస్ట్



అయిన బీఆర్ఎస్ లీడర్, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ బెయిల్ కోసం ఇయ్యాల తెలంగాణ హైకోర్టు తలుపు తట్టిండ్రు. కింది కోర్టుల ఆయన వేసిన బెయిల్ పిటిషన్ రిజెక్ట్ కావడంతోటి.. ఆయన లాయర్లు అర్జెంట్‌గా హైకోర్టుల బెయిల్ పిటిషన్ దాఖలు చేసిండ్రు. పోయిన నెల మే 30వ తారీఖున బాల్క సుమన్‌ను బంజారాహిల్స్ పోలీసులు నాటకీయ పరిణామాల మధ్యన అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఆ రోజు నుంచి ఆయన హైదరాబాద్‌లోని చంచల్‌గూడ జైలులోనే రిమాండ్ ఖైదీగా ములుగుతుండ్రు. బాల్క సుమన్ ఇప్పటికే 17 రోజులకెల్లి జైలులోనే మగ్గుతున్నారని, పోలీసులు అడిగిన దానికి, దర్యాప్తుకు ఆయన ఫుల్‌గా సహకరిస్తున్నారని ఆయన తరఫు లాయర్ కోర్టుకు జెప్పిండ్రు. ఆయనకున్న పొలిటికల్ ఇమేజ్‌ను ఖరాబ్ చేయడానికే ఈ కేసు పెట్టిండ్రని, కాబట్టి తక్షణమే ఆయనకు బెయిల్ ఇచ్చి బయటకు పంపాలని పిటిషన్‌ల కోరిండ్రు. బాల్క సుమన్ వేసిన ఈ బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు పరిశీలనకు స్వీకరించింది. దీనిపై ఇంకొకటి రెండు రోజుల్లోనే హైకోర్టు బెంచ్ విచారణ జరిపే ఛాన్స్ ఉన్నట్టు తెలుస్తోంది.

## వాన పడ్డా.. వరదొచ్చినా రోడ్ల మీదే ట్రాఫిక్ పోలీసులు..

### కాచిగూడల విరిగిపడ్డ చెట్టును తొలగించిన ఇన్‌స్పెక్టర్ కౌశిక్ టీం..!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 17:** హైదరాబాద్ సిటీల వానల వల్ల జనాలకు, వాహనదారులకు ఎట్లాంటి ఇబ్బంది కలగకుండా సిటీ ట్రాఫిక్ పోలీసులు రాత్రీ పగలు తేడా లేకుండా రోడ్ల మీదే ఉండి అప్రమత్తంగా పనిజేస్తుండ్రు. సిటీ పోలీస్ కమిషనర్ సజ్జనార్ పర్యవేక్షణలో, ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ జోయెల్ డేవిస్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీస్ టీంలు నిరంతరం రోడ్లపైనే ఉంటూ ట్రాఫిక్‌ను క్లియర్ చేస్తున్నయి. ఈ వానల వల్ల కాచిగూడ పరిధిలోని టూరిస్ట్ హోటల్ దగ్గర ఒక పెద్ద చెట్టు విరిగి రోడ్డుపై పడింది. దీంతోటి ట్రాఫిక్ జామ్ అయి వాహనదారులు ఇబ్బంది పడ్డారు. విషయం తెల్సుకున్న




కాచిగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కౌశిక్.. వెంటనే తన సిబ్బందితో పాటు జీహెచ్ఎంసీ డీఆర్ఎఫ్ టీంను అలర్ట్ చేసిండ్రు. ఇన్‌స్పెక్టర్ కౌశిక్ దగ్గరుండి ఆదేశాలు ఇస్తూ.. డీఆర్ఎఫ్ సిబ్బందితో కలిసి రోడ్డుకు అడ్డంగా పడ్డ చెట్టును జల్దీ తొలగించిండ్రు. చెట్టును పక్కకు జరిపి, ట్రాఫిక్‌ను క్లియర్ చేసి వాహనాలు నడిచేటట్టు చేయడంతోటి వాహనదారులు, స్థానిక జనాలు పోలీసులకు థ్యాంక్స్ జెప్పుకుంటుండ్రు.

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/

# లాభాల్లో ముగిసిన దేశీయ మార్కెట్లు.. 24 వేల మార్క్ దాటిన నిఫ్టీ

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 17:**
దేశీయ స్టాక్ మార్కెట్లు ఇయ్యాల బుధవారం లాభాలతో ముగిశాయి.

మెటల్, ప్రభుత్వ రంగ బ్యాంకులు, కన్స్యూమర్ డ్యూరబుల్స్ షేర్లలో కొనుగోళ్లు పెరగడంతో సూచీలు పైకి ఎగిశాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల నిర్ణయానికి ముందు ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించి నప్పటికీ మార్కెట్లు సానుకూల ధోరణి కనబరిచాయి. సెన్సెక్స్ 347 పాయింట్లు పెరిగి 77,155 వద్ద ముగిసింది. నిఫ్టీ 96 పాయింట్లు లాభపడి 24,085 వద్ద స్థిరపడింది. కీలక షేర్లలో కొనుగోళ్లు పెరగడంతో నిఫ్టీ మరోసారి 24 వేల మార్క్‌ను అధిగమించింది. ట్రెంట్, భారత్ ఎలక్ట్రానిక్స్, హిందాల్కో ఇండస్ట్రీస్ షేర్లు అత్యధిక లాభాలు నమోదు చేశాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచీ 0.52 శాతం పెరిగింది. స్మాల్‌క్యాప్ సూచీ 0.79 శాతం లాభపడింది. రూపాయి విలువ డాలర్‌తో పోలిస్తే 94.50 స్థాయి వద్ద స్థిరంగా కదిలింది. డాలర్ సూచీ, ముడి చమురు ధరలు పరిమిత శ్రేణిలోనే కదలడంతో కరెన్సీ మార్కెట్లు కూడా వేచి చూసే ధోరణిలోనే కొనసాగాయి.







# భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉంది..

### విద్యతోనే సమాజ మార్పు సాధ్యం.: సీఎం రేవంత్ రెడ్డి

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 17:** ప్రైవేటు పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా పేద విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్యను అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన తెలంగాణ పబ్లిక్ స్కూల్ విద్యా రంగంలో కొత్త అధ్యాయానికి నాంది పలికిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆరుట్లలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం 27 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారని సీఎం తెలిపారు. ఆరుట్లలో ప్రారంభించిన టీపీఎస్ రాష్ట్రంలోని 24 వేల ప్రభుత్వ పాఠశాలలకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఈ విద్యా నమూనా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 25 లక్షల మంది విద్యార్థులకు స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.3 లక్షల కోట్ల బడ్జెట్‌లో విద్యాశాఖ కోసం రూ.8,500 కోట్లను కేటాయించిందని ఆయన వెల్లడించారు. విద్యారంగాన్ని మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.

# పోలవరం ముంపుపై కేంద్రం కీలక లేఖ..

### కాగితాలపై కాదు క్షేత్రస్థాయిలో చూపించాలన్న హరీశ్ రావు

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 17:**
తెలంగాణ సరిహద్దు గ్రామాలను భయపెడుతున్న పోలవరం ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ ముంపు సమస్యపై ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ ప్రతినిధి బృందం సమర్పించిన వినతిపత్రంపై కేంద్ర ప్రభుత్వ పరిధిలోని 'పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ'సానుకూలంగా స్పందిస్తూ రాతపూర్వక హామీ ఇచ్చింది. ఈ లేఖకు సంబంధించిన వివరాలను మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు ఎక్స్ వేదికగా పంచుకున్నారు. పోలవరం ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి మట్టం కారణంగా తెలంగాణ పరిధిలో ముంపునకు గురయ్యే ప్రాంతాలను రెండు విధాలుగా ఆదుకుంటామని అథారిటీ స్పష్టం చేసింది. ఒకటి.. తగిన ఇంజనీరింగ్ పనుల ద్వారా ఆయా గ్రామాలకు ముంపు ముప్పు లేకుండా రక్షించడం. రెండు.. అది సాధ్యం కాకపోతే పునరావాస–పునర్నిర్మాణ చట్టం కింద ఆ భూములను సేకరించి రైతులకు పక్కా నష్టపరిహారం



అందించడం. 2025 ఏప్రిల్ 8న జరిగిన అంతర్రాష్ట్ర సమావేశ నిర్ణయాలకు తాము కట్టుబడి ఉన్నామని పీపీఏ తెలిపింది. గోదావరి బేసిన్ పరిధిలోని తెలంగాణ ప్రజల జీవనోపాధిని, గిరిజనుల వ్యవసాయ భూములను కాపాడటానికి శాస్త్రీయ అంచనాలు, సమగ్ర వరద నివారణ చర్యలు తీసుకుంటామని లేఖలో పునరుద్ఘాటించింది. తెలంగాణ ప్రజల ప్రాణాలకు, ప్రయోజనాలకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తామని పేర్కొంది.

# అంతరిక్షంలోకి భారత సంతతి వ్యోమగామి.. 240 రోజుల పాటు యాత్ర

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 17:** భారత సంతతికి చెందిన నాసా వ్యోమగామి డాక్టర్ అనిల్ మీనన్ తన తొలి అంతరిక్ష యాత్రకు సిద్ధమయ్యారు. 2026 జులై 14న అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఐఎస్ఎస్) పయనమవనున్న ఆయన, అక్కడ సుమారు ఎనిమిది నెలల పాటు (240 రోజులు) గడపనున్నారు. ఈ మిషన్‌లో ఆయన ఫ్లైట్ ఇంజనీర్‌గా కీలక బాధ్యతలు నిర్వర్తించనున్నారు. కజకిస్థాన్‌లోని బైకనూర్ కాస్మోడ్రోమ్ నుంచి రష్యాకు చెందిన సోయుజ్ ఎంఎస్–29 వ్యోమనౌక ద్వారా అనిల్ మీనన్ తన ప్రయాణాన్ని ప్రారంభిస్తారు. ఆయనతో పాటు వ్యోమగాములు ప్యోటర్ డుబ్రోవ్, అన్నా కికినా కూడా ఈ యాత్రలో పాలుపంచుకోనున్నారు. అంతరిక్ష కేంద్రంలో ఉన్న సమయంలో ఈ బృందం ఎక్స్‌పెడిషన్ 74, 75లలో భాగంగా వివిధ శాస్త్రీయ పరిశోధనలు, సాంకేతిక ప్రయోగాలు నిర్వహించనుంది. 2027 వసంతకాలంలో వీరు తిరిగి భూమికి చేరుకుంటారు. భారత, ఉక్రెయిన్



వలస దంపతుల కుమారుడైన అనిల్ మీనన్ మిన్నెసోటాలో జన్మించారు.

ఆయన హార్వర్డ్ విశ్వవిద్యాలయం నుంచి న్యూరోబయాలజీలో, స్టాన్‌ఫోర్డ్ నుంచి మెకానికల్ ఇంజనీరింగ్ మరియు మెడిసిన్ విభాగాల్లో పట్టా పొందారు. 2021లో నాసా వ్యోమగామిగా ఎంపిక డానికి ముందు ఆయన నాసా ఫ్లైట్ సర్జన్‌గా, స్పేస్‌ఎక్స్ సంస్థలో తొలి ఫ్లైట్ సర్జన్‌గా సేవలందించారు. ఆయన భార్య అన్నా మీనన్ కూడా నాసా వ్యోమగామి కావడం విశేషం.

# రేవంత్ రెడ్డి తెలంగాణ ఇజ్జత్ తీయటమే పనిగా పెట్టుకున్నాడు : కల్వకుంట్ల కవిత

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 17:**
ముఖ్యమంత్రి తెలంగాణ ఇజ్జత్ తీయటమే పనిగా పెట్టుకున్నాడని, మన రాష్ట్రం పై పెత్తనం కోసం పక్క రాష్ట్రం నాయకులు చేస్తున్నారని, సింగరేణి కార్మికుల హక్కుల కోసం టీఆర్ఎస్, హెచ్ఎంఎస్ పోరాటం చేస్తుందని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు. బుధవారం బాయిబాటలో భాగంగా గోదావరిఖని 11 ఇంక్లైన్ కార్మికులతో గేట్ మీటింగ్ నిర్వహించి ఆమె మాట్లాడారు. సింగరేణిని కాపాడేందుకు బీజేపీ ప్రభుత్వం ఎక్కువ బొగ్గు బ్లాకులు కేటాయించాలని, ముఖ్యమంత్రి అప్పులు పుడుతలేవంటాడు, మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఫోన్ ఎత్తుత లేదని పడటం సిగ్గుచేటుగా ఉందన్నారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి ఇంత బేలగా మాట్లాడడమేంటని ప్రశ్నించారు. అందుకే మన రాష్ట్రం పై పెత్తనం కోసం పక్క రాష్ట్రం నాయకులు కుట్ర చేస్తున్నారన్నారు.

సింగరేణిలో కార్మికుల కష్టాలు తెలుసుకునేందుకు వస్తే మమ్మల్ని అడ్డుకోవటమేంటన్నారు. కార్మికులకు కనీస అవసరాలు తీర్చకుండా ప్రభుత్వం, ఆఫీసర్లు ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. అండర్ గ్రౌండ్ మైనింగ్ చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. కార్మికులను కలిసేందుకు వస్తే గేట్లు బంద్ పెట్టి యాజమాన్యాలు అడ్డుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష పార్టీలను సింగరేణి కార్మికులు కలవద్దా ? కార్మికులకు ఏ పార్టీ వారితో నైనా మాట్లాడే హక్కు లేదా అన్నారు. సింగరేణి యాజమాన్యం పోలీసులను తీసుకొచ్చి మమ్మల్ని అడ్డుకోవడం సరికాదన్నారు.






# 'ఒప్పందం నచ్చకపోతే మళ్లీ బాంబులేస్తాం'..

### ఇరాన్‌కు ట్రంప్ వార్నింగ్

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 17:**
అమెరికా–ఇరాన్ మధ్య నెలల తరబడి కొనసాగిన ఉద్రిక్తతలకు ముగింపు పలికే ఒప్పందం కుదిరే దశలో ఉన్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. ఒప్పంద ముసాయిదా తనకు నచ్చకపోతే ఇరాన్‌పై మళ్లీ దాడులు ప్రారంభిస్తామని హెచ్చరించారు. దీంతో ఇప్పటికే సున్నితంగా ఉన్న పశ్చిమాసియా పరిస్థితులపై మరోసారి దృష్టి కేంద్రీకృతమైంది. ఫ్రాన్స్‌లో జరిగిన జీ7 సదస్సు సందర్భంగా ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దెల్ ఫతా అల్ సిసితో కలిసి మీడియాతో మాట్లాడిన ట్రంప్.. అమెరికా–ఇరాన్ మధ్య కుదరబోయే ఒప్పందం ఇంకా తుది రూపం దాల్చలేదని చెప్పారు. ప్రస్తుతం అది కేవలం అవగాహన ఒప్పందం మాత్రమేనని పేర్కొన్నారు.'ఆ ఒప్పందం నాకు నచ్చకపోతే మళ్లీ వారిపై కాల్పులు జరుపుతాం. వారి తలలపై బాంబులు వేయడం మొదలుపెడతాం" అంటూ ట్రంప్ ఘాటుగా వ్యాఖ్యానించారు. ఇరాన్ ప్రవర్తన సరిగా లేకపోయినా అదే పరిస్థితి ఎదురవుతుందని హెచ్చరించారు. ట్రంప్ వ్యాఖ్యలు మళ్లీ అంతర్జాతీయ మీడియా దృష్టిని ఆకర్షించాయి.



# హైదరాబాద్ డెంటల్ కాలేజీలో ర్యాగింగ్ కలకలం..

### 12 మంది విద్యార్థులపై కేసు

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 17:** హైదరాబాద్‌లోని ప్రభుత్వ డెంటల్ కళాశాలలో ర్యాగింగ్ కలకలం రేపింది. తమ జూనియర్ విద్యార్థులను వేధించారనే ఆరోపణలపై 12 మంది ఫైనల్ ఇయర్ విద్యార్థులపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనతో నగరంలోని విద్యాసంస్థల్లో ర్యాగింగ్ భూతం మరోసారి తెరపైకి వచ్చింది. ప్రభుత్వ డెంటల్ కాలేజీ విద్యార్థులు ప్రస్తుతం బస చేస్తున్న ఉస్మానియా మెడికల్ కాలేజీ హాస్టల్ ప్రాంగణంలో ఈ ఘటన చోటుచేసుకుంది. మొదటి సంవత్సరం బీడీఎస్ విద్యార్థులను సీనియర్లు శారీరకంగా, మానసికంగా వేధించినట్లు ఆరోపణలు వచ్చాయి. దీనిపై కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ సంజీవ్ సింగ్ యాదవ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సుల్తాన్ బజార్ పోలీసులు 12 మంది విద్యార్థులపై తెలంగాణ ప్రొహిబిషన్ ఆఫ్ ర్యాగింగ్ చట్టం కింద కేసు నమోదు చేశారు.

# 'దొంగను పట్టుకునే బదులు బాధితుడి ఇంటికి తాళం వేస్తున్నారు'- టెలిగ్రామ్ బ్యాన్‌పై రాహుల్ గాంధీ


**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 17:** ప్రముఖ మెసేజింగ్ యాప్ టెలిగ్రామ్ బ్యాన్‌పై ప్రభుత్వ తీరును కాంగ్రెస్? అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రంగా తప్పుబట్టారు. దొంగను పట్టుకునే బదులు బాధితుడి ఇంటికి తాళం వేయడం లాంటి కొత్త ట్రిక్ అని ఎద్దేవా చేశారు. అయితే, లక్షలాది మంది విద్యార్థులు ఏళ్లుగా టెలిగ్రామ్‌లో చదువుకుంటున్నారని, ఆ సౌకర్యాన్ని లాక్కోవడం పేపర్ లీకేజీలకు పరిష్కారం ఎలా అవుతుందని ప్రశ్నించారు. దేశంలో పదేపదే పేపర్ లీక్‌లకు పాల్పడుతున్న నిందితులపై చర్యలు తీసుకోవడంలో మోదీ యంత్రాంగం విఫలమైందన్నారు. అయితే, టెలిగ్రామ్‌పై బ్యాన్ అనేది లీకులు అరికట్టడానికి పకడ్బందీ పరిష్కారం కాదని, ఈ విషయం విద్యార్థులకు, లీకు చేసేవాళ్లకు కూడా తెలుసని రాహుల్ పేర్కొన్నారు. ఇక, తదుపరి బ్యాన్ వాట్సాప్‌పై ఉంటుందా? అని నిలదీశారు. ఈ నాటకాలు కట్టిపెట్టి విద్యార్థులపై కాకుండా, లీకేజీ మాఫియాపై దాడి చేయాలని ప్రధాని మోదీకి రాహుల్ గాంధీ సూచించారు. విద్యార్థుల ఆవేదనను వినకపోతే తమ హక్కులను ఎలా




సాధించుకోవాలో దేశ యువతకు తెలుసని హెచ్చరించారు. ఎక్స్ వేదికగా రాహుల్ ఈ మేరకు వ్యాఖ్యానించారు.

# కేంద్రం 'ఆపరేషన్ సిందూర్ 2.0' చేపట్టనుందా?

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 17:** 'ఆపరేషన్ సిందూర్ 2.0' పేరుతో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఓ లేఖపై కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. రక్షణ శాఖ కార్యదర్శి రాజేశ్ కుమార్ సింగ్ జారీ చేసినట్లు ప్రచారంలో ఉన్న ఆ పత్రం పూర్తిగా నకిలీదేనని తేల్చిచెప్పింది. ఆ లేఖకు కేంద్ర రక్షణ శాఖతో గానీ, ప్రభుత్వంతో గానీ ఎలాంటి సంబంధం లేదని పేర్కొంది. పీఐబీ ఫ్యాక్ట్ చెక్ విభాగం ఈ మేరకు సోషల్ మీడియా వేదిక



'ఎక్స్'లో ప్రకటన విడుదల చేసింది. 'ఆపరేషన్ సిందూర్ 2.0: ప్రధాని ఆదేశాలు.. వ్యూహాత్మక లక్ష్యం' అనే శీర్షికతో ఓ లేఖ ఆన్‌లైన్‌లో విస్తృతంగా ప్రచారంలోకి వచ్చినట్లు తెలిపింది. ఆ పత్రంలో ఉన్న సమాచారం మొత్తం కల్పితమని స్పష్టం చేసింది. రక్షణ శాఖ కార్యదర్శి పేరును ఉపయోగించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని పీఐబీ పేర్కొంది. అలాంటి లేఖను రక్షణ శాఖ కార్యదర్శి గానీ, రక్షణ మంత్రిత్వ శాఖ గానీ ఎప్పుడూ జారీ చేయలేదని వెల్లడించింది. సోషల్ మీడియాలో కనిపించే ప్రతి సమాచారాన్ని నిజమని నమ్మొద్దని ప్రజలను హెచ్చరించింది. అధికారిక ప్రకటనలు, ప్రభుత్వ వర్గాల నుంచి వచ్చే సమాచారాన్నే విశ్వసించాలని సూచించింది. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన అనుమానాస్పద పోస్టులు, ఫొటోలు, వీడియోలు కనిపిస్తే వాటిని పీఐబీ ఫ్యాక్ట్ చెక్ విభాగానికి పంపాలని కోరింది. నిర్ధారణ లేకుండా అలాంటి సమాచారాన్ని ఫార్వర్డ్ చేయడం మరింత గందరగోళానికి దారితీస్తుందని పేర్కొంది.



# వైరల్ అవుతున్న మెలోని కామెంట్స్

### - ప్రధాని మోదీతో "మనమే మోస్ట్ ఫేమస్ కపుల్" అంటూ జోక్!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 17:** కెనడాలో జరిగిన జీ7 శిఖరాగ్ర సదస్సు సందర్భంగా ఇటలీ ప్రధాని జార్జియా మెలోని, ప్రధాని నరేంద్ర మోదీతో చేసిన సరదా వ్యాఖ్య సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సదస్సుకు వచ్చిన మోదీకి స్వాగతం పలుకుతూ మెలోని, "ఇన్‌స్టాగ్రామ్‌లో మనమే అత్యంత ఫేమస్? జంట" అని నవ్వుతూ చెప్పిన మాటలు హాట్ మైక్‌లో రికార్డయ్యాయి. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో విస్తృతంగా చక్కర్లు కొడుతోంది. ప్రధాని మోదీ, మెలోని మధ్య స్నేహపూర్వక సంబంధాలు గత కొంతకాలంగా చర్చనీయాంశంగా మారాయి. గతంలో ఇటలీ పర్యటన సందర్భంగా మోదీ ప్రత్యేకంగా మెలోడీ టాఫీల ప్యాకెట్‌ను మెలోనికి బహుమతిగా అందించారు. ఆ వీడియో కూడా అప్పట్లో 'మెలోడి' పేరుతో భారీగా వైరల్ అయింది. ఆ పర్యటన సందర్భంగా భారత్–ఇటలీ సంబంధాలను 'వ్యూహాత్మక భాగస్వామ్య' స్థాయికి తీసుకెళ్లేందుకు ఇరు దేశాలు చర్యలు చేపట్టాయి.

# తమ శాఖల్లో అవినీతిని నిరూపిస్తే రాజీనామాకు సిద్ధం : మంత్రులు

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 17:** మాజీ మంత్రి హరీష్ రావు తమ శాఖల్లో అవినీతి జరిగినట్లు నిరూపిస్తే తాము రాజీనామా చేసేందుకు సిద్ధమని మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు సవాల్ విసిరారు. బుధవారం కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీ శివారులోని బస్టాండ్ నుంచి ఎన్టీఆర్ విగ్రహం వరకు బస్సులో ప్రయాణించిన ఇద్దరు మంత్రులు ప్రయాణికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రయాణికులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రులకు వివరించగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహం వద్ద వారిద్దరూ మీడియాతో మాట్లాడుతూ మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం ఎలా ఉంది అనే విషయమై పరిశీలించామని, ఈ సందర్భంగా ఉచిత బస్సు ప్రయాణంపై మహిళలు సంతోషం వ్యక్తం చేసినట్లు పేర్కొన్నారు.



# మెస్సీ సరికొత్త ప్రపంచ రికార్డు

### 200వ అంతర్జాతీయ మ్యాచ్‌లో హ్యాట్రిక్

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 17:** అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ మరోసారి చరిత్ర సృష్టించాడు. ఫిఫా వరల్డ్ కప్ 2026లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన అర్జెంటీనా.. అల్జీరియాతో జరిగిన తొలి మ్యాచ్‌లో 3–0తో ఘన విజయం సాధించింది. కాన్సాస్ సిటీ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో మెస్సీ అద్భుతమైన హ్యాట్రిక్ గోల్స్‌తో చెలరేగి, పలు అరుదైన ప్రపంచ రికార్డులను తన పేరిట లిఖించుకున్నాడు. ఫుట్‌బాల్ చరిత్రలో అత్యధికంగా ఆరు ప్రపంచకప్‌లలో (2006 నుండి 2026 వరకు) పాల్గొన్న మొదటి ఆటగాడిగా మెస్సీ రికార్డు సృష్టించాడు. ఈ మ్యాచ్‌లో సాధించిన హ్యాట్రిక్‌తో మెస్సీ ప్రపంచకప్ చరిత్రలో తన మొత్తం గోల్స్ సంఖ్యను 16కు పెంచుకున్నాడు. తద్వారా వరల్డ్ కప్‌లో అత్యధిక గోల్స్ చేసిన జర్మనీ దిగ్గజం మిరోస్లావ్ క్లోజ్ రికార్డును సమం చేశాడు. క్రిస్టియానో రొనాల్డో తర్వాత ఐదు వేర్వేరు ప్రపంచకప్ ఎడిషన్లలో గోల్స్ సాధించిన రెండో ఆటగాడిగా మెస్సీ నిలిచాడు.



# భారత్ ఆల్ టైమ్ రికార్డ్ - రక్షణ రంగ ఉత్పత్తుల విలువ రూ.1.78 లక్షల కోట్లు

### - రాజ్‌నాథ్ సింగ్ కీలక ప్రకటన

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 17:** భారత రక్షణ రంగం స్వయం సమృద్ధి దిశగా జెట్ స్పీడ్‌లో దూసుకెళ్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఆత్మ నిర్భర్ భారత్ పిలుపుతో దేశీయ రక్షణ ఉత్పత్తుల తయారీ సరికొత్త మైలురాయిని అధిగమించింది. 2025–26 ఆర్థిక సంవత్సరంలో భారత రక్షణ రంగ ఉత్పత్తుల విలువ



ఏకంగా రూ. 1.78 లక్షల కోట్లకు చేరుకుంది. ఇప్పటి వరకు ఇదే అత్యధికం. అంటే ఆల్ టైమ్ రికార్డుగా చెప్పొచ్చు. ఈ విషయాన్ని భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ బుధవారం అధికారికంగా వెల్లడించారు. అంతకుముందు ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఇది 15.6 శాతం ఎక్కువ.

2020–21 ఆర్థిక సంవత్సరంతో చూస్తే అంటే ఐదేళ్లలో రికార్డు స్థాయిలో 110 శాతం వృద్ధి నమోదు చేసింది. రక్షణ మంత్రిత్వ శాఖ వివరాల ప్రకారం దేశీయంగా తయారీ ఒకప్పటితో పోలిస్తే విపరీతంగా పెరగడం, ప్రైవేట్ రంగం భాగస్వామ్యం మరింత విస్తరించడం, రక్షణ ఎగుమతులు గణనీయంగా పెరగడం ఈ భారీ వృద్ధికి దోహదపడింది. ఇవే ప్రధాన కారణాలుగా చెబుతున్నారు. భారత రక్షణ రంగం సాధించిన ఘనతపై మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ నాయకత్వంలో భారత రక్షణ ఉత్పత్తి ప్రతి ఏటా సరికొత్త శిఖరాల్ని అధిరోహిస్తుందని వ్యాఖ్యానించారు.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/



## ఐడియా అదిరిందిరా బుడ్డోడా... కుక్కల బండిపై వరద నీటిని దాటేసిండు..!



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 17:** ”తెలివికి వయసుతో సంబంధం లేదు” అని నిరూపించాడు ఒక చిన్నారి. భారీ వర్షాల వల్ల రోడ్డంతా మోకాల్లోతు నీరు చేరి, ప్రజలు నడవడానికి ఇబ్బంది పడుతుంటే.. ఆ బుడ్డోడు మాత్రం ఒక క్రేజీ ఐడియా వేసాడు.

తన ఇంట్లో ఉన్న నాలుగు పెంపుడు కుక్కలను ఒక చిన్న తోపుడు బండికి కట్టాడు. మంచు ప్రాంతాల వాడే స్లెడ్జ్ బండి తరహాలో 'డాగ్ కార్ట్'ను తయారు చేశాడు.ఆ బండిపై రాజాల కూర్చొని, ఆ కుక్కల సహాయంతో ఎలాంటి ఇబ్బంది లేకుండా, తడవకుండా స్టైల్‌గా వరద నీటిని దాటేశాడు. ఆ చిన్నారి సమయస్ఫూర్తికి, అతనికి సహకరించిన కుక్కల క్రమశిక్షణకు నెటిజన్లు ఫిదా అవుతున్నారు. "వీడు ఫ్యూచర్ ఇంజినీర్ బాస్" అంటూ ఈ వైరల్ వీడియోపై నెటిజన్లు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.

## అభిమాని కోరిక తీర్చిన పవన్ కళ్యాణ్..




**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 17:** జన్యుపరమైన వ్యాధితో బాధపడుతున్న నిరంజన్ కు పవన్ కల్యాణ్ అంటే ఎనలేని అభిమానం. అతను పవన్ కల్యాణ్ ను కలవాలని ఉందని కోరడంతో విషయం తెలుసుకున్న పవన్ హన్మకొండ హనుమాన్ నగర్‌లోని బాలుడి నివాసానికి వెళ్లి పరామర్శించారు. బాలుడి కుటుంబ సభ్యులకు లక్ష రూపాయలు అందించి దాంతో పాటు వెంకటేశ్వర స్వామి ప్రసాదం అందజేశారు. నిరంజన్ ఆరోగ్యం కోసం భద్రకాళి గుడిలో పూజలు చేస్తానని పవన్ చెప్పారు. పవన్ కల్యాణ్ ను చూసేందుకు అభిమానులు, జనసేన కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. దీంతో హనుమకొండలోని ఆ ప్రాంతం జనసంద్రంగా మారింది.

## అనిల్ రావిపూడి నెక్ట్స్ సినిమాలో ఇద్దరు హీరోయిన్స్ ఫిక్స్.. ఎవరు? సినిమా ఓపెనింగ్ ఎప్పుడంటే..?

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 17:**

వరుస హిట్స్ తో దూసుకుపోతున్న దర్శకుడు అనిల్ రావిపూడి. ఈ సంవత్సరం సంక్రాంతికి చిరంజీవితో మన శంకర వరప్రసాద్ గారు అంటూ వచ్చి ఏకంగా 300




కోట్ల గ్రాస్ వసూలు చేసి భారీ విజయం సాధించాడు. ఆ తర్వాత అనిల్ రావిపూడి వెంకటేష్ - కళ్యాణ్ రామ్‌లతో మల్టీస్టారర్ ప్రకటించాడు. ఇటీవల ఈ సినిమా అప్డేట్ గురించి ఓ ఈవెంట్లో అనిల్ రావిపూడి మాట్లాడుతూ.. జూన్ 18 ఈ సినిమా ఓపెనింగ్ జరుగుతుందని, జూన్ 22 నుంచి షూటింగ్



మొదలవుతుందని, సంక్రాంతికి సినిమా రిలీజ్ చేస్తానని ప్రకటించాడు. తాజాగా ఈ సినిమా గురించి ఆసక్తికర అప్డేట్ వినిపిస్తుంది.



ఈ సినిమాలో కృతి శెట్టిని హీరోయిన్‌గా తీసుకుంటాను అని అనిల్ రావిపూడి సినిమా ఈవెంట్లో ప్రకటించాడు. దీంతో కళ్యాణ్ రామ్ సరసన కృతిశెట్టి హీరోయిన్ అని సమాచారం. తాజాగా ఈ సినిమాలో వెంకటేష్ సరసన కీర్తి సురేష్‌ని హీరోయిన్‌గా తీసుకున్నట్టు తెలుస్తుంది. కీర్తికి ఆల్రెడీ అనిల్ రావిపూడి కథ చెప్పి ఒప్పించాడని సమాచారం. దీంతో అనిల్ రావిపూడి నెక్స్ట్ సినిమాలో కీర్తి సురేష్ - కృతి శెట్టి హీరోయిన్స్ గా నటించబోతున్నారు అని తెలుస్తుంది. రేపు సినిమా ఓపెనింగ్ తో దీనిపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.



## 'కాక్‌టైల్ 2'లో కృతి సనన్...

### బోల్డ్ కాదండోయ్, ఫుల్ గ్లామర్!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 17:** షాహిద్ కపూర్ హీరోగా రూపొందిన 'కాక్ టైల్ 2' సినిమా జూన్ 19న విడుదల కానుంది. అందులో కృతి సనన్ ఓ హీరోయిన్. సినిమాలో ఆవిడ స్టిల్స్ చూడండి.

తెలుగు ప్రేక్షకులకు కృతి సనన్ తెలుసు. సూపర్ స్టార్ మహేష్ బాబు 'వన్ నేనొక్కడినే', యువ సామ్రాట్ అక్కినేని నాగ చైతన్య 'దోచేయ్' సినిమాల్లో నటించారు. త్వరలో ఆమె 'కాక్ టైల్ 2'తో ప్రేక్షకుల ముందుకు రానుంది.



## శ్రీలంకలో వెకేషన్ ఎంజాయ్ చేస్తూ.. హీరోయిన్ యుక్తి తరేజా..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 17:** హీరోయిన్ యుక్తి తరేజా తాజాగా శ్రీలంకకు వెళ్లగా అక్కడ వెకేషన్ ఎంజాయ్ చేస్తూ దిగిన పలు ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది.




**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 17:**

నాగచైతన్య జోష్ సినిమాతో సినీ పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చింది తెలుగమ్మాయి శ్రేయ ధన్వంతరి. ఆ సినిమాలో నాగచైతన్య క్లాస్ మెట్ గా, సెకండ్ హీరోయిన్ గా నటించింది. అనంతరం స్నేహగీతం అనే తెలుగు సినిమాలో ఒక హీరోయిన్ గా నటించి బాలీవుడ్ కి వెళ్ళిపోయింది.బాలీవుడ్ లో వరుసగా సినిమాలు, వెబ్ సిరీస్ లు చేస్తూ అక్కడే బిజీగా ఉంది.సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా హాట్ హాట్ ఫోజులతో అందాలు ఆరబోస్తూ ఫొటోలు షేర్ చేస్తూ వైరల్ అవుతుంది శ్రేయ ధన్వంతరి.

## మరోసారి అందాలతో మాయ చేస్తూ.. తేజస్వి మదివాడ

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 17:**

అందాలతో సోషల్ మీడియాలో ఎప్పుడూ హాట్ టాపిక్‌గా నిలిచే భామల్లో తేజస్విని మదివాడ ఒకరు. తెలుగు ప్రేక్షకులకు ఈమె గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. 'సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు' చిత్రంలో చిన్న పాత్రతో సినీ ప్రయాణాన్ని



ప్రారంభించిన తేజస్విని, ఆ తర్వాత 'కేరింత' సినిమాతో మంచి గుర్తింపును సంపాదించింది. ఇక సోషల్ మీడియాలో మాత్రం తేజస్విని తన గ్లామర్‌తో అభిమానులను అలరిస్తూనే ఉంది. తాజాగా గ్రీన్ కలర్ చీరలో, వైట్ స్లీవ్‌లెస్ బ్లౌజ్‌లో మెరిసిపోయిన ఈ భామ, తన అందాలను హైలైట్ చేస్తూ కెమెరాకు స్టైలిష్ పోజులు ఇచ్చింది.

## ఆరు నెలలు వాడుకున్నడు... లవర్‌ను చంపి పరారైండు!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 17:** ఓ జంట ఇన్‌స్టా పరిచయం కాస్తా సహజీవనానికి దారి తీసింది. ఒకే ఇంట్లో కలిసి ఉంటున్న వీరు గొడవలు పడ్డారు. కోపంతో ఊగిపోయిన యువకుడు తన సహజీవన భాగస్వామిని గొంతు నులిమి హత్య చేశాడు. ఈ దారుణ ఘటన



బెంగళూరులోని మల్లేశ్వరం ప్రాంతంలో చోటు చేసుకుంది. తనతో కలిసి జీవిస్తున్న 20 ఏళ్ల యువతిని గొంతు నులిమి హత్య చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న 27 ఏళ్ల వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. మృతురాలిని అనుషగా గుర్తించగా.. నిందితుడిని శరత్‌గా గుర్తించారు. వీరిద్దరూ హాసన్ జిల్లాలోని సకలేశ్‌పూర్‌కు చెందినవారు. వీరు ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయమై, గత ఆరు నెలలుగా మల్లేశ్వరంలో సహజీవనం చేస్తున్నారు. శరత్ నగరంలో వాటర్ ట్యాంకర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అనూష, శరత్ గత శనివారం రాత్రి వ్యక్తిగత విషయాలపై గొడవపడ్డారు. వాగ్వాదం కాస్తా తీవ్రరూపం దాల్చింది. దీంతో క్షణికావేశంలో అనుషను గొంతు నులిమి శరత్ హత్య చేశాడు. అనంతరం తాను చేసిన నేరం గురించి శరత్ తన లాయర్‌కు సమాచారం ఇవ్వడంతో సోమవారం ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. ఆ లాయర్ శేషాద్రిపురం పోలీస్ స్టేషన్ అధికారులకు సమాచారం అందించాడు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.పోలీసులు కేసు నమోదు చేసి అనూష మృత దేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న నిందితుడు శరత్ కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టి, అనంతరం నిందితుడిని అరెస్టు చేశారు. చట్టపరమైన ప్రక్రియలు పూర్తయిన తర్వాత అనుష మృతదేహాన్ని ఆమె కుటుంబ సభ్యులకు అప్పగించారు. ప్రస్తుతం నిందితుడిని విచారిస్తున్న పోలీసులు తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## అసలైన విజయం అంటే ఇదే..


### అమెజాన్ జాబ్ వదిలి క్యాబ్ డ్రైవర్‌గా హైదరాబాద్ టెక్కీ..

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 17:**

ఏసీ ఆఫీసులు, భారీ జీతాలు, కార్పొరేట్ హోదాలు.. ఇవే విజయానికి కొలమానాలుగా భావించే కాలమిది. అయితే అందరూ ఒకే రకంగా ఆలోచించరు. కొందరికి జీతం కంటే ఉద్యోగంలో ఆనందం ముఖ్యం. అలాంటి ఓ వ్యక్తి కథ ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. హైదరాబాద్‌కు చెందిన కుమార్ ఒకప్పుడు ప్రముఖ మల్టీనేషనల్ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేశారు. మంచి జీతం, స్థిరమైన కెరీర్ ఉన్నప్పటికీ ఆయన మనసు మాత్రం మరో దారిలో పయనించింది.

డ్రైవింగ్ అంటే చిన్నప్పటి నుంచే ఉన్న ఇష్టాన్ని వృత్తిగా మార్చుకోవాలని నిర్ణయించుకున్నారు. చివరకు కార్పొరేట్ ఉద్యోగానికి గుడ్‌బై చెప్పి ఉబెర్ క్యాబ్ డ్రైవర్‌గా కొత్త ప్రయాణాన్ని ప్రారంభించారు. ఈ ఆసక్తికర కథను సాఫ్ట్‌వేర్ డెవలపర్, కంటెంట్ క్రియేటర్ చేతనా సింగ్ తన సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు.

క్యాబ్‌లో ప్రయాణిస్తున్న సమయంలో కుమార్‌తో జరిగిన సంభాషణను వీడియోగా రికార్డ్ చేసి షేర్ చేశారు. ఆ వీడియోలో కుమార్ తన నిర్ణయం వెనుక ఉన్న కారణాలను వివరించారు."ప్రతి రోజు కొత్త వ్యక్తులను కలవడం, వారి అనుభవాలు




వినడం, నగరాన్ని పూర్తిగా చుట్టేయడం నాకు ఎంతో ఆనందాన్ని ఇస్తుంది. ఉద్యోగంలో దొరకని సంతృప్తి డ్రైవింగ్‌లో దొరికింది" అని కుమార్ చెప్పారు. 2014లో ప్రారంభమైన ఈ ప్రయాణంలో ఆయన ఇప్పటివరకు 23,600కు పైగా ట్రిప్పులను పూర్తి చేశారు. ప్రయాణికుల నుంచి అత్యుత్తమ రేటింగ్‌లు అందుకుని ప్రముఖ క్యాబ్ సేవా సంస్థలో టాప్ డ్రైవర్లలో ఒకరిగా గుర్తింపు పొందారు. ఈ వీడియో నెటిజన్లను ఆలోచింపజేస్తోంది.

"సమాజం ఏమను కుంటుందన్న దాని కంటే మనకు నచ్చిన జీవితం గడపడమే అసలైన విజయం" అని పలువురు కామెంట్ చేస్తున్నారు.

## పాకిస్తాన్‌లో దోసె రేటు ఎంతంటే...!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 17:**

ప్రస్తుతం సోషల్ మీడియాలో ఫుడ్ వ్లాగింగ్ వీడియోలు విపరీతమైన ఆదరణ పొందుతున్నాయి. ముఖ్యంగా విదేశీ వ్లాగర్లు వివిధ దేశాల్లోని వీధి ఆహారాన్ని అన్వేషిస్తూ రూపొందించే వీడియోలు ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటున్నాయి. తాజాగా పాకిస్తాన్‌లోని కరాచీ నగరంలో చిత్రీకరించిన ఒక ఫుడ్ వ్లాగ్ వీడియో ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారింది. ఈ వీడియోలో ఓ విదేశీ వ్లాగర్ కరాచీ వీధుల్లో తిరుగుతూ స్థానిక ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న సమయంలో ఒక ప్రత్యేకమైన ఫుడ్ స్టాల్ అతని దృష్టిని




ఆకర్షించింది. ఆ స్టాల్‌లోని మెనూలో మసాలా దోసె, పావ్ భాజీ, వడా పావ్ వంటి భారతీయ వంటకాలు కనిపించడంతో అతను ఆశ్చర్యానికి గురయ్యాడు. దక్షిణ భారతదేశం, మహారాష్ట్రకు చెందిన ఈ ప్రసిద్ధ వంటకాలు పాకిస్తాన్‌లో కనిపించడం అతనికి ఆసక్తిని కలిగించింది. అయితే మెనూ కార్డును దగ్గరగా చూసిన తర్వాత అతని ఆశ్చర్యం మరింత పెరిగింది. ఎందుకంటే అక్కడ ఒక మసాలా దోసె ధర 800 పాకిస్తానీ రూపాయలుగా ఉండగా, పావ్ భాజీ వంటి ఇతర వంటకాల ధరలు కూడా చాలా ఎక్కువగా ఉన్నాయి. అయితే ధరలపై వస్తున్న విమర్శలకు వ్లాగర్ వివరణ కూడా ఇచ్చాడు. ఈ స్టాల్ కరాచీలోని ఒక ఉన్నత వర్గాల ప్రాంతంలో ఉందని, పాకిస్తాన్‌లో దోసె సాధారణ వీధి ఆహారం కాదని పేర్కొన్నాడు. అక్కడ ఇది ప్రత్యేక వంటకంగా, కొంత విలాసవంతమైన ఆహారంగా భావిస్తారని, అందుకే ధరలు ఎక్కువగా ఉంటాయని వెల్లడించాడు.

దీంతో ఈ వీడియో కేవలం ఆహారం గురించే కాకుండా, రెండు దేశాల ఆహార సంస్కృతి మరియు ధరల మధ్య ఉన్న తేడాలపై కూడా ఆసక్తికరమైన చర్చకు దారితీసింది.

ON BEHALFOF RRR MEDIA PRIVATE LIMITED. 2-3-603/49A, PATELNAGAR, AMBERPET, HYDERABAD.TELNGANA 500013..
EDITOR:RAMAN RAJU RATHNA.RNI NO:TG/2024/1093, Email:ramannews9@gmail.com Phone:9949152838,7013794396